# తూర్పు పడమరలు

**'అభిమన్యు'**

తలుపు చప్పుడు విని దిగ్గున లేచి కూర్చుంది రత్నం.

మగతగా మూసుకుని ఉన్న కళ్లు మత్తుగా తెరుచుకున్నాయి. ముని వేళ్లతో మృదువుగా మీటుతున్నారు బయట ఎవరో. వచ్చినవాడు, తలుపు తడుతున్నవాడు తన భర్త కాదని సులభంగా గ్రహించింది రత్నం. వెంకటేశం అంత మృదువైన మనిషి కాదు. నోరు తెరిస్తే కరుస్తున్నట్లూ, చెయ్యి కదిలిస్తే దెబ్బ వెయ్యబోతున్నట్లూ ఉండి, మనిషి మొరటుతనాన్ని వ్యక్తపరిచే ప్రవర్తన వెంకటేశానిది! 'ఒసేవ్, రత్నాం, కూడెట్టవే. . .' అంటూ ఇంటికి పది గజాల దూరంనుంచే కసురుతూ, అరుచుకుంటూ వచ్చే తత్త్వం! రత్నం క్షణం సేపు ఆలోచించింది. ఒకవేళ నూకరాజు వచ్చి ఉంటాడేమో అనుకుంది. అనుకోవటమే తడవుగా రత్నం కళ్లు సంతోషంతో మిలమిల లాడాయి. శరీరంలోని మత్తు కాస్త వెచ్చబడింది. మంచం మీదినుంచి లేచి వెళ్లి దీపం పెద్దది చేస్తున్నప్పుడు రత్నం మనసులో మళ్లీ ఏదో అనుమానం కలుక్కుమనకుండా ఉండలేదు. ఈ మధ్య నూకరాజు తన దగ్గరికి రావటం లేదు. రెండు మూడు నెలలనుంచి తీరికలేని పనులు. ఎలక్షన్ల తంతులో పడి కట్టుకున్న పెళ్లాన్నీ, ఉంచుకున్న తన్నికూడా మరిచి ప్రాపగాండాలో పడిపోయాడు. కాని, ఏం లాభం? చివరికి అనుకున్నంతా అయింది. బహుశా ఆ దిగుల్లోనే ఇల్లు వదిలి పెట్టడం లేదేమో! అయినా, నూకరాజు వచ్చే టైమ్ వేరు. సరిగ్గా అర్ధరాత్రి పన్నెండు కానిదే తన దగ్గరికి రాడు. వచ్చినా ఆ పోజే వేరు. మనిషి ఎంత నీటుగా తయారౌతాడని! తలుపు తట్టినా అదో అందం ఉంటది! 'రత్నా' అని 'లవ్వు'గా పిలిచినా, పిపు విసిరినా నూకరాజు ముందు సినిమాయాక్టర్లే తీసికట్టు! కాదు. ఆ వచ్చినోడు నూకరాజు కానేకాడు. మరెవడై ఉంటాడు? ఎంత ఆలోచించినా రాత్రి పదైనాక తనింటికొచ్చే మొగాడెవడూ ఆ ఊళ్లో లేడనే నిశ్చయానికే రావలసి వచ్చింది రత్నం. మరైతే ఎవడో వచ్చాడు. సాతాని సాంబయ్య తంబుర మీటినట్లు తలుపు మీద అతి నాజూగ్గా దరువేస్తున్నాడు. ఏ దొంగో అనుకుందా మనుకుంటే, తనింటి కెవడొస్తాడు? సరే, ఎవడో ఒకడు, తలుపు తీస్తే సరి పోతే, దొంగైనా ప్రాణం తీనడుగా అనుకుంది రత్నం. ఒక చేత్తో దీపం పట్టుకుని వచ్చి, తలుపు గడియ తీసింది రత్నం, ధైర్యంగా. గాలికన్న ముందు సెంటువాసన ఘుమాయిస్తూ, రత్నం ఒళ్లంతా అలికేసింది. ఆ సెంటు యజమాని ఖరీదైన సిగరెట్టు కాలుస్తూ రత్నం కళ్లలోకి 'నేనేలే' అన్నట్లు చూశాడు.

'ఈరసామిగోరా!' అంది రత్నం ఆశ్చర్యంగా, కళ్లు పెద్ద జేసి, పమిట గట్టిగా లాక్కుని.

'నేనే రత్నం! ఏం దట్టా బెదురు గొడ్డయి పోయావు? కంటికి ఇంపుగ లేనేంటి?' అన్నాడు వీరాస్వామి నవ్వుతూ, ఒకసారి ఆపాదమస్తకం తన దుస్తుల వంక పరికించి చూసుకుని.

రత్నానికి వీరాస్వామి మాటలు అర్థమైనాయి. కాని, అత నెందు కొచ్చాడో అర్థం కాలేదు. 'తనతో అతనికేం పని? ఒకే ఊరైనా తన్నెప్పుడూ వీరాస్వామి పలకరించి ఎరగడు. పాలంకాడ శాన సార్లు చూసుండచ్చు!'

దీపపుసెమ్మెలా నిలుచుండి పోయింది రత్నం.

'లోనకి పద, రత్నం! నీతో ఓ ముఖ్య ఇషయం మాట్లాడాలి!' అన్నాడు వీరాస్వామి చొరవగా ముందుకు కదులుతూ. అతనలా మొగుడికన్న, నూకరాజు కన్న స్వతంత్రంగా ఇంట్లోకి జొరబడ్డం రత్నానికి ఇష్టం లేదు. అయినా, కోపం తెచ్చుకోలేకపోయింది. వీరాస్వామంటే మామూలు మనిషా? మనుషుల్లో కెల్ల పెద్దమనిషి! నూకరాజంతటి వాణ్ణే ఓట్టి కొట్టించిన మొనగాడు! దాదాపు ఏభై ఊళ్లకు రాజు! 'కాదని కాలడ్డం పెట్టడం ఏ ఆడదానికి చేతనవుద్ది?'

వీరాస్వామి వెనకాలే రత్నంకూడా లోపలికి వెళ్లింది— తలుపు తీసిపెట్టే! మహారాజులా మంచం మీద కూర్చున్నాడు వీరాస్వామి. దీపం గూట్లో పెట్టి, దూరంగా నిలుచుంది రత్నం.

'ఏందే, అట్టా నిల్చుండవు? తలుపేసొచ్చి, కూచోరాదూ?' వీరాస్వామి మాటల్లో చను వెక్కువయింది.

'తలుపు ఎయ్యటం దేనికి?' అంది రత్నం కొంచెం జంకి.

'ఏంటికే కంగారు? ఉండమట్టే నోట్లో ఏసుకోన్లే నిన్ను! ఎల్లి తలుపెట్టిరా!' అన్నాడు, అడ్డంగా మంచం మీదికి ఒరుగుతూ వీరాస్వామి.

వీరాస్వామి ఏదో రాచకార్యం మీద వచ్చి ఉంటాడులే అని నిర్ధారణ చేసుకుంది రత్నం. మరి తనతో అంతటి రాచకార్యమేదో ఆమె ఊహ కందలేదు. నమ్మదగిన మనిషేలే అనుకుని వెళ్లి తలుపు గడియ పెట్టి వచ్చింది రత్నం.

ఊరకుక్కలు సైతం నిద్రకు అంకితమై పోయినట్లుంది, ఎక్కడా రవ్వంత అలికిడి లేని నిరుప నిశ్శబ్దం ఆవరించి ఉంది. బయట చిక్కని చీకట్లో, చక్కగా పేర్చిన నల్లపూసల్లా ఉన్నాయి ఇండ్లన్నీ!

'రత్నం! నువు మనూరి సిరిస్టేజే పాడు చేస్తుండవే!' అన్నాడు వీరాస్వామి, దీపం వెలుగు పడి, స్పష్టంగా కనిపిస్తున్న రత్నం ముఖంలోని అందాన్ని కళ్లతో కరుస్తూ.

'నే నేం సేత్తుండ, ఈరసామిగోరూ? నా బతుకేదో బతుకుతూ ఉన్నా! ఎవురికేం అపకారం సెయ్యటం లేదే!' అంది రత్నం ముఖాన్ని పక్కకి తిప్పుకుని.

లేచి కూర్చున్నాడు వీరాస్వామి. సిగరెట్ ముట్టించాడు. కనుబొమ్మలు ముడేశాడు. ఒక్క మాటలో చెప్పాలంటే సీరియస్ అయిపోయాడన్న మాట!

'మనూళ్లో మొగాళ్లు కరువైనట్లు, పక్కూరి నూకరాజు నిన్నెందు కుంచుకోవాలో చెప్పు? అసలు ఆడది సరాయి మగాడితో తిరగటమే పాపం! మన ఇండియాలో మరీ పాపం! నీ మొగుడు వెంకటేశం నీకు తగినోడు కాదు. నేనూ సపోర్ట్ చెస్తా. నాడికి నీతి, న్యాయం, ధర్మం కావాలి. పెళ్లాం అక్కరలేదు. గొంతు చించుకుని అరిస్తే అవన్నీ రక్షింపబడత యనుకుంటాడు. ఎవరి మీదికైనా ఒంటికాలి మీదికి లేస్తాడు. ఒక్క దెబ్బ కొట్టలేడు. కోపం సిలిస్తే పలుకుతుంది. ఆలోచన్ను మింగే కోపం. నా మాట విన్లేదు గానీ, ఇప్పటికి వాణ్ణీ నా అంతవాణ్ణీ చేసుందును. సరే, ఈ సోదంతా ఎందుకు, అసలు మాట చెప్తా విను. . .' సిగరెట్ దమ్ము తీసుకోవటానికి ఆగాడు వీరాస్వామి. అంతవరకూ విన్న ఉపోద్ఘాతాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నట్లు, పక్కనే సరుచుకున్న నీడల్ని పలకరిస్తున్నాయి రత్నం కళ్లు.

'ఇన్నాళ్లూ నీ మీద నా కన్ను పడక కాదు. పొజిషన్ కోసం పాకులాడాను. ఇప్పటి కది చేతి కొచ్చింది. ఇప్పుడు నా పొజిషన్ శాన పెరిగింది. సమితి ప్రెసిడెం టయ్యాను. పదేళ్లనుంచి ఎదురులేకుండ రాజ్యమేలుతున్న నూకరాజుకు నూకలు లేకుండా జేసినా. నా పేరు మినిస్టర్ల లిస్టులో ఉంటది, తెలుసా? ఇంత పొజిషన్లో ఉండి, సొంతూరి సొగసుగత్తెను పక్కూరి నూకరాజు ఏలుకోవడమంటే నాకు తల గొట్టేసినట్టుగుండది. మనూరి సెంట్రంతా అదే అంటున్నారు. పోటీ అంటే దేనికైన పోటే, రత్నం! ఇక ఆ నూకరాజు నీ ఇంటిచాయల కొస్తే మర్యాద గుండదు . . .' అంతవరకు చెప్పిన వీరాస్వామి, ఏది మర్యాదో చెప్పకపోవటం వల్ల, రత్నం నిర్లిప్తంగా చూస్తుండిపోయింది. అయితే, వీరాస్వామి ఊహ కొంతవరకైనా పసిగట్టకపోలేదు.

'రత్నం! నా సంగతి నీకు బాగ తెలిసే ఉంటదనుకుంటా. ఇండియాను నా చేతిలో పెడితే ఆర్నెల్లల్లో అమెరికా

# కోరిక

### ఎస్. మునిసుందరం

రైక కావాలంది నారంగి
  పూలరైక కావాలంది నారంగి
పులువాయి లొద్దంట, నైలాను వొద్దంట
ముదురు రంగులంటె తనకు బెదురంట
ఎన్నెటా పరిసిన ఎర్ర దామర్లనాగ
తెల్లగుడ్డమీన ఎర్రపూల రైక ॥రైక॥

సిలుకు రైకలోన సిగ్గు నిలవదంట
నైలాను గుడ్డలోన నాణెలు దాగవంట
పులువాయిలూ రైక పిగిలిపోతదంట
గపుకుదయినా సాలు ముతకదే తెమ్మంది ॥రైక॥

తిరపతి జాతర దగ్గ రొచ్చిందంట
తిరకాను బెట్టక బేగి తెమ్మంది
చంద్రగిరి సంతలో సవక గొస్తాదంట
సవకయితె ఏం మావఁ నీ పరసముంటె
  సాలంది ॥రైక॥

పాల సంద్రంలోన పుట్టాది లచిమి
ఎర్రని తూరుపున పుట్టాడు సూరీడు
సరకారు కోడికి ఎరజుట్టు సంబరం
ఎర్రపూల రైక నా రంగి కందం ॥రైక॥

మార్పుగల తెలివుంది! ఆ తెలివి తోటే ఎప్పుడో అంత పని చేస్తాననుకో. కానీ, ఈలోపుగా నా ప్రిస్టేజి కాపాడాల్సింది నువ్వు. నూకరాజును కాదనేసెయ్. నిన్నేలుకునే పూచీ నాది. ఊరికినే కాదు. నూకరాజు కన్న నాలుగు రెట్లు ఎక్కువ ఘనంగా చూసుకుంటా. నీ మొగుణ్ణి నిజమైన మగాడిగా తీర్చి దిద్దుతా. నువ్వు నా సొంతమనిషివైతే చాలు నూకరాజు వల్లగానీ, మరే మగాడి వల్ల గానీ నీ మీద ఈగ వాలకుండా నిఘా వేసి ఉంచే బాధ్యత నాది. బాగా ఆలోచించి చెప్పు. . .' సిగరెట్ పారేసి, మళ్ళీ మంచం మీద అడ్డంగా నడుం వాల్చాడు వీరాస్వామి.

తన ఊహ కరెక్టయిందన్న గర్వంతో చిన్నగా నవ్వింది రత్నం, వీరాస్వామి చూడకుండా. కానీ, వెంటనే వెంకటేశం కళ్లముందు ప్రత్యక్షమయ్యాడు. కసిగా పళ్ళు కొరుక్కుంది. పట్టె చేతగాని ఎదవ కూడు మాత్రం కుక్కలా ఇంట్లో మెక్కుతాడు. మిగతా బతుకంతా పరాయి పంచల్లోనే. మగసిరికి తక్కువ లేదు. ఎంగిలి పళ్ళెం తన మీదికే వేటకుక్కలా వస్తాడు అప్పుడప్పుడూ, నూకరాజు రాడని తెలిసినప్పుడు. గొడ్డులా కష్టం జేయటం తప్పితే, షోగ్గా ఉండాలని తెలియదు. పెళ్లాన్ని ఎట్టా మురిపించాలో, మత్తెక్కించి మరిపించాలో అనలెరగడు! జంతు కోటిలో పుట్టవలసినోడు! ఆకలైతే అన్నం తిన్నట్లు, ఒళ్ళు తిమ్మిరెక్కితే ఏనుగులా తన మీద పడతాడు. మొగుడైన నేరానికి నోరు మూసుకుని పడుకోవటమే గానీ, మనసూ ఎగిరి పడదు, ఒంట్లో హుషారూ ఉండదు. కాబట్టే నూకరాజుకి కైవసమయిపోయింది తన వయస్సు. బతుకునే కుదువ పెట్టుకుంది! ఇప్పుడు వీరాస్వామి నూకరాజును మార్చమంటున్నాడు. రేపు మరో పోతరాజు ప్రెసిడెంటయి ఏడొస్తే వీరాస్వామిని ఎగ్గొట్టమంటాడు. ఈళ్ళందర్నీ కాదని బతికే రాత లేదు తనకి. గాడి తప్పిన బతుకు ఎవరికీ ఎదురు తిరగలేదు.

రత్నం కళ్లలో నీళ్లు చిందాయి. గుండె నెవరో మాంసపుముక్కలా నములుతున్నట్లుంది. ఏం సమాధానం చెప్పటానికి ధైర్యం చాలటం లేదు. వీరాస్వామి వంక చూసింది రత్నం. కళ్లు మూసుకుని పడుకున్నాడు. రాత్రి టౌన్ నుంచి వచ్చేటప్పుడు గీయించుకున్నాడేమో, గడ్డం మరీ నున్నగా కొత్తగా వేసిన సిమెంట్‌రోడ్డులా ఉంది. మూతిమీద మీసం లేకపోయినా, పురుషత్వం ఉట్టిపడుతూంది. జుట్టుకు ఏం రాసుకున్నాడో, దువ్విన క్రాపు దువ్వినట్టే అణిగి ఉంది. సిల్కులో నుంచి తీసినట్లున్న లాల్చీ, ధోవతీ అంతంత మాత్రం వెలుతురులోనే వెన్నెల్లా ప్రకాశిస్తున్నాయి! ఇన్నిటికీ మించిన జీవకళ — డబ్బు, అధికారం చేకూర్చినవే అయినా — చాలా సహజంగా, మగువ మనసును ఊరించేలా ఉంది!

కొంగుతో కళ్ళు తుడుచుకుంది రత్నం. నూకరాజు కన్న మేలైన మగాడనీ, స్వంత ఊరు షోగ్గాడనీ, కర్ణుణ్ణి గెలిచిన అర్జునుడనీ తలచింది వీరాస్వామిని. నూకరాజుతో చేసిన పదేళ్ల పాపపు స్నేహాన్ని పది నిమిషాల్లో కాలరాచేసింది రత్నం. నూకరాజు మాత్రం ఒరగబెట్టిందేముంది తనకు? ఇస్తానన్న రెండెకరాల పొలాన్ని ఇంతవరకు రిజిస్టర్ చెయ్యలేదు. అదేమని అడిగితే, రిజిస్టర్ జరిగిన మర్నాటినుంచి తమ మధ్య ప్రేమ పారిపోతుందని బుగ్గ వాచేట్టు కొరుకుతాడు! వీరాస్వామి కనీసం అయిదెకరాలన్నా తన పేర వ్రాయకపోతాడా అనుకుంది రత్నం. ఆ మాటే బయటికి అనలేదంటే బేరం చేస్తున్నట్లుంటుందని అభిమానపడ్డదికూడా.

'ఏం రత్నం, ఏ మాలోచించావ్?' అన్నాడు వీరాస్వామి లేచి కూర్చుని. సిగరెట్ ముట్టించాడు.

'మీ ఇష్టం . .' క్లుప్తంగా అన్నది రత్నం, అసలు కోరికను నాలుక మీదనే నిలబెట్టి.

'సంతోషం, రత్నం! ఇంకో మాట కూడ చెబుతున్న, నూకరాజులా నిన్ను మోసం చెయ్యను'– లేచి రత్నం దగ్గరికి నడిచాడు వీరాస్వామి. రత్నం ముడుచుకుపోయింది కొత్త పెళ్లికూతురిలా. మాట్లాడేందుకు ఏం తోచటం లేదు.

'నూకరాజు నీకు రెండెకరాలు ఇస్తా ఇస్తానంటూనే పదేళ్లు నెత్తురు పీల్చాడు. నేను చూసుకో, వారం తిరిగే లోపల మూడెకరాలు నీకు రిజిస్టర్ చేయించకపోతే, నా ముఖాన వాత పెట్టు!'

రత్నం రెండు భుజాల్ని పొదివి పట్టుకున్నాడు వీరాస్వామి. సెంటు వాసన ఇంకా ప్రభావం చూపుతూనే ఉంది. ఎంత సిగ్గు పడుతున్నా రత్నం శరీరం వీరాస్వామి కుదింపుకి తృప్తికరమైన ఆమోదం తెలిపింది. అంచనా తప్పయినా రెండు కంటె మూడు వయమే నన్న తృప్తి, వీరాస్వామి మాటల్లోని రక్తి— రెండూ కలిపి స్త్రీపురుషుల మధ్య అనురక్తికి దోహదం చేస్తున్నప్పుడు, మధ్య తన ప్రతాపం వ్యర్థమనుకున్న దీపం తేజస్సు తగ్గించుకుంది. ఇద్దరూ మంచం దగ్గరికి జరిగారు, బహు కష్టం మీద!

* * *

'ఎంకటేశమా! ఏంటిలా వచ్చావ్?' పంచలో నవారుమంచంమీద కూర్చుని పొగాకు ఈనెలు తీస్తున్న నూకరాజు తుళ్ళిపడి లేచి మరీ అడిగాడు. వెంకటేశం కళ్లలో మామూలుగా ఉండే కోపం ఉంది. చేతిలో దిట్టమైన కర్ర ఉంది. నూకరాజు ప్రశ్నకు సమాధానం చెప్పకుండానే మొదటి మెట్టుమీదనే కూర్చున్నాడు వెంకటేశం. వీధి నిర్మానుష్యంగా ఉంది. చెరేడు అప్పుడే నింగిని పీల్చుకుని నేలమీదికి తొంగి చూస్తున్నాడు. మిగతా వాళ్లందరూ నిద్రలో మునిగిపోయినట్లున్నారు, నూకరాజు ఇంట్లోనూ సందడి లేదు.

'తమరు కూసోండి!' అన్నాడు వెంకటేశం కర్ర పక్కనే పెడుతూ.

నూకరాజు మంచం మీద కూర్చున్నాడు. వెంకటేశం రాక అతనికి వింతగానూ, కొంత భయంగానూ ఉంది! అన్నేళ్లనుంచి రత్నంతో వ్యవహారం నడుపుతున్నా, వెంకటేశాన్ని ఎప్పుడూ ప్రియంగా పలకరించిన పాపాన పోలేదు నూకరాజు. పైగా తనంటే రత్నం ఎంత చెవి కోసుకుంటుందో, వెంకటేశానికి అంత ఒళ్లుమంట! చాటుగా, తన్ను నరికి పాతరేస్తానని వెంకటేశం ప్రచారం చేసిన సంగతికూడా విన్నాడు. ఎప్పుడనే విషయం ఎవరికీ తెలియదు— కనీసం వెంకటేశానికికూడా. వాడు పట్టి కోతల రాయుడే కాని చేతలరాయుడు కాడని చుట్టుపక్కల నాలుగూళ్లలోని పసిపిల్లలకుకూడా తెలును. అలాంటి వెంకటేశం పనిగట్టుకుని రేయి ముదిరాక తన ఇంటికి రావటమంటే, ఏదో ప్రమాదాన్ని వెంటబెట్టుకొచ్చాడనే నిశ్చయించుకున్నాడు నూకరాజు.

'ఈ సంగతి ఇన్నరా?' బొడ్లోనుంచి బీడీ బయటికి తీస్తూ అడిగాడు వెంకటేశం.

'ఏ సంగతి?' మెత్తగా అన్నాడు నూకరాజు.

'అదే, దాని సంగతే! ఇంకా తమరి పెనిదాక రాలేదన్న మాట!' అగ్గిపెట్టె కోసం చేయి జాపాడు వెంకటేశం.

నూకరాజు అగ్గిపెట్టె ఇచ్చాడు. ఇప్పుడే ఆలోచించాడు. వెంకటేశం అడిగింది అర్థం కాలేదు. 'దాని సంగతే' అంటే, బహుశః రత్నం సంగతే అయి ఉండచ్చు. దాని సంగతి తనతో చెప్పే దేముంది? వాడి పెళ్లాం సంగతి వాడికే తెలుసు, వాడికన్న బాగా తనకు తెలుసు! ఇక కొత్తగా తెలుసుకోవలసింది ఏమిటో నూకరాజు బుద్ధి కందలేదు. వెంకటేశం బీడీ వెలిగించాడు. నివ్వెరబోయి చూస్తున్న నూకరాజు ముఖంలోకి చూశాడు.

'ఈ మద్దెన శాన్నాళ్లనుంచి దాని కాడికి రాడం లేదంటగా తమరు?' బేశరంగానే అడిగాడు.

నూకరాజుకు చచ్చినంత పనయింది. అడగటానికి ఆ వెధవకు సిగ్గు లేకపోయినా, చెప్పటానికి తనకు నోరు రావటం లేదు. జ్ఞానం తక్కువ ముండాకొడుకు, సన్న్యాసి ప్రశ్న అడిగాడు. చేసే వెధవపనులు చెప్పుకోవటానికి బాగుండవు. కొన్ని సమయాల్లో మరీ ఇబ్బంది పెడతాయి!

'ఎంకటేశం, అసలు సంగతేటో బయటికి రానియ్.' ఇక మాట్లాడక తప్పదనుకున్నాడు నూకరాజు.

'మా ఊరి ఈరసామి సమితి పెసిడెంటు ఎలక్సన్లో తమర్ని ఓడ గొట్టిండటగా?' అన్నాడు వెంకటేశం బీడీపొగ పైకి వదులుతూ.

జగమెరిగిన సత్యాన్ని వెంకటేశం ఎందుకు ముచ్చటపడి చెబుతున్నాడో నూకరాజుకు అంతు బట్టలేదు. వాడికి ఆనందంగా ఉందేమో?

'ఆ ఆ! ఏదో అయిందిలే! ఆ రాజకీయాలతో నీకెందుకు? ఆ రొచ్చులో తల దూర్చే, శాన్నాళ్ల నుంచి అటు రాటం లేదు' అన్నాడు నూకరాజు నిస్పృహగా. 'అటు' అని వదిలేస్తే, వెంకటేశానికి 'రత్నం దగ్గరికి' అని అర్థమౌతుందని.

'దానికీ మీకూ రువం తీరిపోయింది!' ఆరిపోయిన బీడీని విసిరికొట్టాడు వెంకటేశం.

'ఏంటి నువ్వనేది?'




'మీ పెసిడెంట్ గిరీతోబాటు, దాన్ని కూడ లాగేసుకున్నడు మా ఊరి ఈరసామి.'

నూకరాజు ముఖం కందగడ్డయింది. ఓటమితో నీరసించిన నెత్తురు పోరాటానికి సిద్ధపడుతున్నట్లు సలసల కాగింది.

'ఎంకటేశం, జరిగిందేటో ఇవరంగ చెప్పు?' అన్నాడు నవారుమంచాన్ని మూడు ఊపు లూపుతూ.

"'ఇవరాల కేముండయి, వారం దినాల నుంచి రేయింబవళ్లు ఈరసామికి రత్తంతోటే సరిపోతా ఉంది! నాకు కూటిక్కూడ శాన ఇబ్బంది గుండది. మూడెకరాలు రాసిస్తనని మాటిచ్చినడంట. వారం తిరక్క ముందే రిజిట్టర్ చేస్తానన్న డని రత్తం చెప్పింది. మరి వారమయితే తిరిగిపోయింది! ఇంకెన్ని వారాలు తిరగాల్నో! ఈ ఎదవల మాటలు నమ్మిం దెవడు?' వెంకటేశం మాటల్లోనూ వేడి పుంజుకుంది.

పుండాకోరునాయాలు తన్నూ ముఖాన్నే వెధవ అనేశాడు. రత్తాని కిస్తా నన్న రెండెకరాల పొలం ఇంకా ఇవ్వని మాట నిజమే. అందుకని, వీరాస్వామిని వరిస్తుందా? నోనో! ఆ వీరాస్వామిగాడే తన మీద పైపోటీకి రత్నాన్ని మాయ జేసి ఉంటాడు. వాడి పొగరు తుమ్మల్లో కాల! ఒకసారి సమితి ప్రెసిడెంటయ్యే సరికి, ప్రైమ్‌మినిస్టరయ్యా ననుకుం టున్నడేమో? 'ఒరేయ్, ఈరసామీ, నీ కోరలు పీకేస్తా! నీ కుతిక కటుక్కున తుంచేస్తా! నూకరాజుకి మనుసుల్ని సంపటమం టే మంచినీళ్ల ప్రాయం!"

నూకరాజు పెదవులు మెలికలు తిరిగి పోతున్నాయి! పళ్లు కరకర లాడుతున్నాయి! ఒక్క మాట బయటికి రావటం లేదు.

వెంకటేశం నిశితంగా పరిశీలిస్తున్నాడు. నాకరాజు పెదవుల మెలికల్లో వీరాస్వామి చిక్కుకుని ఊపిరాడక కొట్టుకుంటున్నట్లు, పళ్ల కరకరల మధ్య నలిగి, గిలగిలలాడి చస్తున్నట్లు వెంకటేశానికి జీవితంలో ఎప్పుడూ పొందని అనుభూతి కలిగింది. నాకరాజు ఎంత కుతకుత లాడుతుంటే, అంత రసవత్తరంగా ఉంది వెంకటేశానికి. తన కల నిజమైతే వీరాస్వామి, నాకరాజుల మధ్య పగ రగలాలి! ఎవడో ఒకడు ఖతం కావాలి! 'ఒకూరికైన పీడాకారం వదల్తది. మిగిల్నోడి పీడ మరొక డొదిలిస్తడు! అట్టా అళ్లలో ఆళ్లే నరుక్కుని చస్తే జనానికి, దేశానికి మేలు!'

వెంకటేశం తియ్యగా ఊహించుకుంటున్నాడు. అతని ఊహల్ని పసిగట్టే స్థితిలో లేడు నాకరాజు. తన చర్మాన్ని వలిచి ఎవరో చెప్పులు కుట్టుకుని తొడుగుకుంటున్నట్లు నరాలు తెగే బాధ పడుతున్నాడు. వీరాస్వామినే కలవరిస్తూంది నాలుక. 'పగ. . . రకతం. . .' అని కలవరపడుతూంది మనసు.

'ఏం టాలోసిత్తుండరు?' అన్నాడు వెంకటేశం నవ్వుతూ, కారం మీద గరళం పోసినట్లు.

'ఏటా? ఎంకటేశం! నాకరాజ రౌడీనాయాలని మీ ఈరసామికి తెలిసే ఉంటది! ఆడి కెంతుందో డబ్బు, నాకూ అంతే ఉంది. పొగరు అంతకు మిన్నగా ఉంది! పౌరుసానికి అందరికన్న ముందు నన్నే చెప్పుకోవాల! పది మందిని కూడ గట్టుకుని పోటీలో నెగ్గటం కాదు, రత్తాన్నుంచుకోవట మంటే! పిరిస్టీజి కొచ్చినుం దిక్కడ. దానికి ఆడో నేనో తేల్చుకోంది నిద్దర పోతానా? ఎంకటేశం, నువు దాని మొగుడివైనా మొగమాటం లేకుండా వచ్చి చెప్పినవు. నువు శాన మంచోడివి! దేవుడు నిన్ను సల్లగ సూస్తడులే ...'

నాకరాజు చివరి మాటలకు వెంకటేశం గుండెలో చుర్రుమంది. బయటికి ఏమనటానికి వీల్లేదు. నాకరాజును రెచ్చగొట్టడమే ప్రస్తుతం తన పని. తనే రెచ్చిపోతే తన ప్రయత్నం వృథా అయిపోతుంది.

'నాదేముందని, నాకరాజు గారూ! లోకంలో ఎవ్వరికీ కానోణ్ణి! చివరికి పెళ్లాని క్కూడ. నా పిరిస్టేజి తగలబడిపోయి నందుకు కాదు నా ఇచారం, నా ఆడదాన్ని ఏలుకుంటున్న పెద్ద మడిసి పిరిస్టేజి కూడ నాతో సమాన మాయనే అని' అన్నాడు వెంకటేశం, శ్మశానం నుంచి తిరిగి పోతున్న నాడి ముఖం పెట్టి.

'ఎంకటేశం! ఇక నువ్వెళ్లు! ఈరసామి గాడి సంగతి నేను సూసుకుంటా! రత్తంతో నా మాటగ చెప్పు! ఈరసామిని గుమ్మం తొక్కనియ్యద్దని, నా మాట ఇనకుంటే తనకీ డేంజరని! ఏం, చెబుతవు కదూ?' అన్నాడు నాకరాజు బుసకొడుతున్నట్లు. విప్పిన పాము పడగలా ఉంది ముఖం. నాకరాజు వీరాస్వామిని కాటేయటం ఖాయ మను కున్నాడు వెంకటేశం. అతని మస్తిష్కంలోని అణువణువూ ఉల్లాసంతో ఉప్పొంగిపోయింది. తన చాకచక్యానికి తనే అబ్బురపడ్డాడు.

'అట్టాగే, నాకరాజుగారూ! మీరు సెప్పింది పొల్లుబోకుండ రత్తంతో సెబుతా! నేను చేతనయినంత మటుకీ మంధలిత్తా!' అని చేతిలోకి కర్ర తీసుకుని, మెట్టు మీద లేచి నిలుచున్నాడు వెంకటేశం.

'మల్లా ఎప్పుడన్న ఇట్టనే వచ్చి, సమాచారం చెప్పిపో! నీ కట్టానికి ఏదో ముట్టసెబుతాలే!' నాకరాజు మంచం మీదినుంచి లేచి, సొగాకు కాడ వెంకటేశానికి ఇస్తూ అన్నాడు.

'నా కొద్దులెండి! బీడీ ఉండదివాలు' అని పైకి అన్నా, 'థూ! లుచ్చా నాయాల' అని మనసులో తిట్టుకుంటూనే మెట్లు దిగాడు వెంకటేశం. ఒక క్షణం నిలుచుని, లోపలికి వెళ్లిపోయాడు నాకరాజు. పంచలో పరుచుకున్న వెన్నెల క్రమంగా పలచబడిపోతూంది.

* * *

కారు మేఘాలు కమ్ముకొచ్చి, కటిక చీకటిని కౌగిలించుకున్నట్లుగా ఉంది రేయి. బీడీన టార్చిలైటు చేసుకుని చేతిలో ఉత్సాహంగా నడుస్తున్నాడు వెంకటేశం. మరి పదడుగులు వేయటంతో బీడీ ఆరిపోయింది. అతని కాళ్లూ ఆగిపోయినాయి. మనిషి అలికిడి పసికట్టిన ఊర కుక్క ఒకటి 'భౌ' మని కంఠం విప్పుకుంది!

'ఎవరు? ఎవరు?' అని ఆత్రంగా బయటి కొచ్చాడు వీరాస్వామి, ఒక చేత్తో టార్చిలైటు పట్టుకుని, మరో చేత్తో ధోవతి సవరించుకుంటూ.

'నేనే, ఎంకటేశాన్ని. నిన్న సమంపొచ్చినా' అన్నాడు వెంకటేశం క్షణం విరామం ఇవ్వకుండా.

'ఇంత రాత్రి ఏం పనోయ్, పగలు రాకూడదూ?' మాటల్ని కరుకుచేసి, భ్రాంతిని కప్పిపుచ్చుకుంటూ అన్నాడు వీరాస్వామి.

'శాన అరజెంట్ పని కాబట్టి ఇప్పు డొచ్చినా! మీ రట్టా కూసోండి.'

వెంకటేశం కూర్చున్నాడు, పంచలో మొగరాని కానుకుని. లోపలికి వెళ్లి పడక కుర్చీతెచ్చి వేసుకున్నాడు వీరాస్వామి. చీకటిని భరించలేకనో, వెయ్యి ఊరుకోకనో టార్చి వెలిగిస్తూ, ఆర్పేస్తున్నాడు.

'నాకరాజుకు మీ యవారం ఎరకైపోయింది.' స్వరంలో ఆరాటాన్ని ధ్వనింపజేశాడు వెంకటేశం.

'ఏ వ్యవహారం?'

'అదే, రత్తంతో మీ యవారం!'

'మంచిదేగా!' నవ్వుతూ అన్నాడు వీరాస్వామి.

'ఏటి మంచిది?' ప్రశ్నలో విసుగు.

'మన ఈరత్వం జనానికి తెలిస్తేనే గొప్ప! నాకరాజుకి తెలిస్తే నాకు మరీ సంతోషం! అన్ని విషయాల్లో అడికంటే నేనే మిన్నని నాకరాజు కుళ్లి చావాలి! ఇక మన ఈ పదవికి ఈ వరుగాల్లో తిరుగుండకూడదు! ఓరి, పిచ్చి ఎంకటేశం, ఈ నవ్వు కబురు చెప్పటానికేనా ఇంత రాత్రి ఊడి పడ్డవ్!' అన్నాడు వీరాస్వామి, కుర్చీలో ఉయ్యాలూగుతూ, టార్చిని రెండు చేతుల్లో చక్రంలా తిప్పుతూ. చావు దగ్గరికొస్తుంటే, ప్రతి వాడూ అట్లానే వాగుతా డనుకున్నాడు వెంకటేశం.

'మీ సంగతేటో తెల్చుకోంది నిద్ర పోనంటున్నారు నాకరాజు గారు.'

చటుక్కున ముందుకు వంగాడు వీరాస్వామి, టార్చి వెలిగించి వెంకటేశం ముఖంలోకి విస్మయంగా చూస్తూ.

"రత్తాన్నుంచుకోటం, పెశిడెంటు ఎలచ్చన్లో నెగ్గట మంత తేలిగ్గాదంట! సెణాల్తో సెలగాటమంట' అన్నాడు వెంకటేశం, మాటలకి పదును పెడుతూ.

వీరాస్వామి ఆలోచనలో పడ్డాడు. నాకరాజు అంత తల బిరుసుగా కూశాడంటే డేంజర్ విషయమే! తలకాయలు తీసే రకం! వాడి పలుకుబడి పెరిగింది, పదవిలో పదేళ్లు పాతుకుపోయింది, పది తలకాయల్ని పైసలు చేసిన తరవాతనే! తనూ తీసిపోడు కొంతవరకు! కాకపోతే, తను నరికిన తలలు వాలుగైదుకన్న మించవు! నాకరాజు ఎట్టాగైనా నీచ యుడే! అయిదారేళ్లు గడిస్తే తనూ వాడికన్నా ఘనుడై పోడూ! ఎన్నెన్ని తుర్ల్ని దాటుకోవాలో! నాకరాజులాంటి వాళ్లని ఎందర్ని చిత్తు చేయాలో? అప్పుడు గాని తనకీ ఢిల్లీ సభలో కూర్చునే అదృష్టం పట్టదు!

'ఇంకా ఏం కూసిండు నాకరాజు?' అన్నాడు వీరాస్వామి పౌరుషం మాటల్లో పొగసి.

'రత్తం కొ్క్కడ ఎవ్వంక చూసిందు, మిమ్మల్ని గడపలో కాలెట్టనిస్తే, దాని పీక నుస్తని! నిజం సెప్పొద్దూ, నా కెంటో బయం గుండది, ఈరసామి

# పిలుపు

## దూపాటి సంపత్కుమారాచార్య


చిర దాస్య మావరించిన దిశాళికి మాత
  నోత్తేజ మిరగ సూర్యోదయమ్ము!!
పర పాలనా ముష్టి బంధాల నలుగు ని
  ద్రాళులా జాతికి మేలుకొలుపు!!
మాతృ పదస్థలి మస్తక సుమమాల
  లర్పించు వారి త్యాగైక ఫలము!!!
మాతృ దాస్య విముక్తి మది గోరి శైలుకే
  బలి యైన వారి తపఃఫలమ్ము!
యీ మహావిభవ మ్మిదన్నేళ్ల కలయు!

యీ మహానంద బాష్పాల కింత వెలయు!
మాతృ భారతి కిదియె సన్మాన గీతి!
పూర్వ వైభవమున కిది ముద్దుపేరు.

గోరూ!' భయం నటించాడు వెంకటేశం. వీరాస్వామికి ఆశ్చర్యం కలిగింది, రత్తం తనతో మాటమాత్రం అనవందుకు! చిన్న గొంతంతా దానికాడనే కాలక్షేపం చేసేవాడు తను. 'రత్తం విలంగ రకమే! యాడ తాకినా కొబ్బరిముక్కే! డబ్బులకి దొరికే మనిషా అది? సరసం? రత్తం మీద కూడ కన్నెగట్టిన దన్న మాట మాకరాజు! మొగుడికే లేని రోసం ఆడి కెందుకంట! పరిమెవెంటుగ తనొక్కడితోనే ఉండటానికి రత్తానికేం కర్మ? ఆడదెప్పుడూ ఒకడి కంటె ఒకడు మేలైన మొగాణ్ణే కోరుకుంటుంది. ఇక వీడికోడిలా ఊరుకుంటే లాభం లేదు. ఆ దేదో మూర్తంపెయ్యాక ముందే, సాయంగ మాకరాజుతో మాట్లాడాలి! మంచిగ మాటవిని రాజీ కొస్తాడా సరేసరి, లేకుంటే యుద్ధానికి సైన్యాన్ని రెడీ చేసుకోవాల్సిందే!

'వెంకటేశం! నీకూ, నీ పెళ్ళానికీ ఏం బయం లేదు పో! నేను రాజ్జమేలి నన్నాళ్ళూ, నీ జాతోళ్ళకేం దిగుల్లేదు. కాస్త, నా మాట ఇంటూ, నన్ను చేసి పెడతా ఉంటే చాలు! ఇంకెళ్ళు, మాకరాజు భరగబాటును నేను ఇరగ్గొడతా! పంతం ముదిరితే, నా చేతిలోనే ఆడి చావు! రే పొద్దున చెప్పు రత్తానికి' అన్నాడు వీరాస్వామి టార్చిని అదేపనిగా నొక్కుతూ, కుర్చీలో కసరత్తు చేస్తూ. గుండెమీద మంచుగడ్డ పెట్టినట్లుంది వెంకటేశానికి.

'అయితే, నే ఎల్లొస్తా! ఎందుకేన మంచిది, జాగర్త గుండండి' అంటూ బీడీ ముట్టించి, దాని వెలుగు ఆసరాగా ఇంటి దారి పట్టాడు వెంకటేశం. దారి పొడుగునా ఒకటే ఆలోచనలు! 'తోడేళ్ళ నయితే ఓసి గొర్రెపిల్లట మయింది! ఎప్పుడో ఇద్దరూ ఎల గీసుకుని తల్లు పట్టుకోటం గారంటీ! కాస్త ఎనక ముందుగా, రెండు తల్లూ ఎగిరేయే! మరయితే రత్తం గతేంటి? మాకరాజుగాడిది సింహం! ఆటి మా టనక ఎదురు తిరిగితే, కోడి మెడ కోసినట్టు కోస్తాడు! తను ఎంతకని కనిపెడతడు? ఇంటో పడుకునే రాతే లేదాయె తనకు! ఈరసామేమో మూడు దినాల కో సారి గాని రత్తం కాడికి పోడు. సావటానికి తీరికలేదనన్ను! ఈ మద్దెన ఆడి పెళ్ళామూ జీతగాడు రామసామితో కులుకుతుందంట! సన్న సన్నగ పుకారు పుట్టిందూళ్ళో! యీరసామికి తెలిస్తే అదో పెద్ద కేసు! ఛ ఛ! ఏం ఎలక్షన్లో గాని, ఊళ్ళన్నీ చెడిపోతున్నయి! తనలాంటి పేదోళ్ళకి బతుకు లేకుండా నాశనమయితుండయి! పేదోళ్ళ ఒకటయే దెన్నడో, రాజ్జమేలే దెన్నడో, దేశానికి కీడు తొలగే దెన్నడో? తన లాంటి దరిద్రులు ఇంకెంత కాలం కల గంటూ కూసోవాలో? ఏదో సెయ్యాలని గుండె రెపరెప కొట్టుకుంటది. మనసులో వల్లమాలిన తపన! దారి తోసదు! చూయించేవోడు లేడు. నడిపేవోడు లేడు, చెప్పేవోడు లేడు! కాస్త గట్టిగ మాట్లాడితే పోలీసుల బయం! పోలీసులకి ఈరసామిలాంటోళ్ల పేర్లింటే కాకి నిక్కర్లు తడుస్తయి! ఇచిత్రమైన రూలును! డబ్బు గలోళ్ళకొక రూలు, లేనోళ్ల కొక రూలు! ఏందో, కోరుటు లున్నయంటరు, జడిజి లుండరంటరు! ఆడ అందరికి సమంగ నాయం జరుగుతదనీ, నేరం చేసినోడు శిక్ష తప్పించుకోలేడనీ మునసబు పదే పదే సెబుతుంటడు కూలోళ్ళని ముందేసుకుని. అయన్నీ ఇసీ ఇసీ ఆళ్లకు మతులు పోతుండయి! ఎలక్చన్లొచ్చేసరికి, ఈరాసామిలాంటి దగాకోర్లకే ఓట్లేస్తుండరు. మతులుంటేగా మానటానికి! ఊళ్ళో ఉండే పది పదైదు మంది బలిసినోళ్లకి, రెండు మూడు వేల పేద జనమంతా కొడుకులే! ఏడాది పొడుగునా ఎన్నొందల సార్లు తిడతరో ఒరే, కొడుకుల్లార అని, పొలాల కాడ పని చేయించుకుంటున్నప్పుడు, ఇండ్ల కాడ కూలి ఇస్తున్నప్పుడు, నిజానికి, ఈ కొడుకులకి బుద్ధుంటేగా! కూడు లేనోళ్లకి బుద్ధికూడ ఉండదని గద్దె నెక్కి నోళ్లకి తెలుసు! అళ్ళ గద్దలని ఈ మొద్దులకే బాగా తెలుసు! అయినా, పాటేది అళ్ల పాటే! అళ్ళు ఆడించినట్టల్లా ఆడుతుంటరు! తనబోటోడు ఎప్పుడన్న ఎరక్క పెడమరం పోతే, నలుగురూ కలవకుండ నోరు మూయిస్తరు! అదీ తంతు! గొంతులు కోస్తుండా, గోతుల్లో పూడ్చి పెడుతుండా ఇస్వాసం చూపిస్తే మూక జనం. పలి సీమలన్నా ఒకటయితేమోగాని, పేద జనం ఏకమయ్యేట్టు లేరు.'



బాపూజీ

చిత్రం—శిష్మాచారి (కరీంనగర్)

బీడీ ఆరిపోవటంతో వెంకటేశం ఆలోచనలూ తెగిపోయినాయి. కాళ్ళు మరి ముందుకు సాగలేదు! చెవుల్లో ఏదో హోరు వినపడుతూంది! తలుపు దగ్గరికి వెళ్ళి నిలుచున్నాడు వెంకటేశం.

'ఇది పిరిస్టేజి కొచ్చన్! ఇప్పటికి ఈరసామిగాడితో కులికింది చాలు! ఇక కట్టిపెట్టు! లేకుంటే ముందు నీ పానాలు తీస్తా! ఆ పైన ఆడియి!'

మాకరాజు గొంతు స్పష్టంగా, క్రూరంగా తలుపు సందుల్ని చీలుస్తున్నది.

'నువ్వేం నాకు తాళిగట్టిన మొగుడివా? నా మీద నీకే మదికార ముందది? నా ఇట్టం వచ్చినోడితో ఉంటా! నీ బెదిరింపులు నా కాడ కాదు! ఈరసామికి చెప్పినావంటే నీ గుడ్లు ఊడ పెరుకుతడు. మర్యాదగ యాడినుంచి ఎల్లు.'

రత్నం కాళీ రూప మెత్తిందని గ్రహించాడు వెంకటేశం. అదట్టా మొండికెత్తి మాట్లాడితే మాకరాజు సంపేస్తాడేమో నన్న అనుమానం శరీరాన్ని కంపింప జేసింది.

'అట్టాగటే, రత్తం! పాత రోతయిందన్న మాట! ఈరసామి అండ చూసుకుని, నన్ను నీసంగ చూస్తుండవు గదూ! నే నంత సినమయినానే! నీకేం తక్కువ చేసినానని తాకనియ్యటం లేదే?'

మాకరాజు స్వరంలో వచ్చిన మార్పు, మాటల్లోని సౌమ్యత—అతను స్టేటు మార్చాడని అర్థమైంది వెంకటేశానికి. అకస్మాత్తుగా ఎందుకు చల్లబడి పోయాడో ఊహించలేకపోయాడు.

'నువు తక్కువ సేసినావని కాదు. పొలం రిజిష్టర్ సేయలేదని గునుపూ కాదు. ఈరసామి మా ఊరు మనిషి! నీకంటే చిన్నోడు. పైకొస్తున్నోడు. సెడిందాన్ని ఎట్టాగా సెడినా, సొంతూరోణ్ణి నమ్ముకోటం మేలని తలసినా. అంతేకాని, నీ వంటే ఇరోదం లేదు...'

'రత్తం ఎంత తెలివిగ మాట్లాడింది' అనుకున్నాడు వెంకటేశం. 'ఆడి సావాసంతో, దానికీ సేటు మార్చటం తెలిసిందిగావచ్చు.'

'సొన్నే, రత్తం! నీ జాగర్త నువు పడ్డవే! నే నెంటికి మద్దెన సికాకు పెట్టాలె! ఈ పూటకి నన్ను కాదనకు! ఎంతో ఆసారుగా వొచ్చినా! ఇందులో నువు కొత్తగ పెడేదేముండది! ఓ గంటుండి ఎల్లిపోతా, ఎవరి కంట బడకుండా! రత్తం! ఎంత నచ్చినా మొన్నటిదాక సుకపెట్టినా కదే! రత్తం... రత్తం...'

తలుపు సందుల్లో నుంచి తొంగి చూశాడు వెంకటేశం. ఆబోతులా మీదికి పోతున్నాడు మాకరాజు. కొంచెం ఇష్టం లేనట్లూ, కొంచెం ఇష్టపడుతున్నట్లూ చేతుల్ని అడ్డం పెట్టుకుంటున్నా, మాకరాజు చేష్టల్ని మన్నిస్తూనే ఉంది రత్నం. 'చివరిసారి' కదా అని ఊరుకుంటున్న దేమో అనుకున్నాడు వెంకటేశం. మరి తనొచ్చింది అందుకే! నరాలు జివ్వుమంటున్నాయి! ప్రకోపిస్తున్న పురుషత్వాన్ని ఏదో పాశవికశక్తి దారుణంగా ఒడిచివేస్తున్నట్లుగా విలవిల్లా తల్లడిల్లిపోయాడు వెంకటేశం. ఎంత హీనమైన బతుకు తనది! చెట్టులా కూలిపోయి, కట్టెలా కాలిపోతే బాగుండును! రాయిగా మారితే ఎంత సుఖం!

'ఒరే, ఎంకటేశం! ఈడనే ఉరేసుకు సావరాదూ? కళ్ళు పొడుస్కోరాదూ? నువు కోరుకున్నప్పుడన్నా నీ పెళ్లాం నీకు దక్కటం లేదే? నీ బదులు మాకరాజు ... చావరా, కొడకా! పో, ఏ బాయిలోనన్న దూకి చావు.'

పిచ్చిగా ఊళ్లోకి పరుగెత్తాడు వెంకటేశం విలయ తాండవం చేస్తున్న చీకట్లో.

• • •

'రావయ్య' అన్నాడు వీరాస్వామి సోఫాలో వెనక్కి వాలి, వాకిలి వంకే చూస్తూ. వారగా తలుపు తీసుకుని లోపలికొచ్చాడు మాకరాజు. ఎంత చీకటిగా ఉందనుకున్నా, ట్యూబులైటు కాంతిలో ఇద్దరి కళ్లూ కలుసుకున్నాయి. వీరాస్వామి ఎదురుగా మరో సోఫాలో ఆసీనుడయ్యాడు మాకరాజు, వీరాస్వామిలా వెనక్కి వాలి. సీలింగ్ ఫాన్ చెదరగొడుతున్న గాలికి, గదిలోని ప్రతి వస్తువూ పులకిస్తూంది. ఇద్దరూ మౌనం వహించారు, పులకింత ననుభవిస్తూ. గదిలో ఓ మూల సోఫా అమర్చి ఉంది. సోఫాలకు పక్కగా ఒకటి, వెనకాల ఒకటి—రెండు పరుపు మంచాలున్నాయి! మెత్తని పరుపులు, పరుపుల అందాన్ని దాయటానికి రంగుల బ్లాంకెట్లు, ఒక్కొక్క మంచం మీద రెండు దిండ్లు, సోఫాల మధ్యన టీపాయ్, టీపాయ్ కున్న రంగుటద్దాలు—తొమ్మిలో ఆ హోటల్ గదుల్లో ఉన్న ముఖ్య లక్షణాలు! ఇరవై పైసల టీ దగ్గర నుంచి, రెండు వందల రూపాయలు విలువ చేసే విస్కీ బాటిల్స్ సప్లయి చేయటం ఆ హోటల్ ప్రత్యేకత. దాని యజమాని గొప్ప అనుభవజ్ఞుడు. ప్రొహిబిషన్ ఎత్తేశాక, ఫైవ్ స్టార్ హోటల్స్ బార్‌ను కూడా ఎటాచ్ చేసి, సినిమాలు ప్రసిద్ధిగాంచాడు. తాలూకా తొనితో అలాంటి హోటల్ కం బార్ క్లబ్ ... ఉన్నదంటే పైకి రావలసిన వాళ్లూ, పాలిటిక్స్ నేర్చుకునే వాళ్లూ ఆ హోటల్ గదుల్లో ఒక్కరాత్రన్నా కాపురం చెయ్యటం రివాజు. అది అక్కడ కాఫీ గతికితేనే స్టేటస్ పెరుగుతుందనుకునే మేధావులూ ఉన్నారు. రౌండ్ ది క్లాక్ సర్వీస్! యజమాని అంత సేవ చేస్తున్నాడంటే, ప్రతిఫలాపేక్ష లేనివాడు ఎవరైనా ఒప్పుకోవలసిందే! అలా ఒప్పుకోనివాళ్లూ, ఆ హోటల్లో అడుగు పెట్టని వాళ్లూ, అభ్యుదయం కోరని వాళ్లూ—వాళ్లంతా దేశద్రోహులూ, ప్రగతి నిరోధకులూ అని, ఆ మధ్య జరిగిన హోటల్ సంఘము వార్షికోత్సవ సభలో ఓ మంత్రి గారి ఉవాచ, మంత్రిగారి రిమార్కుకు దూరం కావాలంటే జను లెల్లరూ ఆ హోటల్ని పావనం చెయ్యవలసిన అవసరముంది. జనత సంగతి ఎలా ఉన్నా, రాజకీయ నిర్ణయాలు తీసుకునే వీరాస్వామి, మాకరాజు లాంటి ప్రజానాయకులు మాత్రం మంత్రిగారి మాటను పాటిస్తుంటారు.

'అయితే నేను పంపిన లెటర్ ముట్టిందన్న మాట.' ప్రశాంతతను భగ్నం చేశాడు వీరాస్వామి తల వంచుకుండానే.

'అందుకనే కదా ప్రకారం వచ్చాను! ఏంటి విషయం?' అన్నాడు మాకరాజు తనూ తల దించుకుండానే.

'మందేసుకుందమా?' టీపాయ్ మీద రెడీగా ఉన్న విస్కీ బాటిల్ చూస్తూ అడిగాడు వీరాస్వామి.

'వేసుకుందాంలే తరవాత! సంగతేంటో చెప్పు!' మాకరాజు దృష్టి సీసామీద పడ్డది.

'మందు కొడితే గాని మాటలు రావు! మనసులు కలవ్వు! ఒక రౌండు కానిద్దాం పట్టు' అంటూ సోఫాలో కొంచెం ముందుకు జరిగి నిటారుగా కూర్చున్నాడు వీరాస్వామి. అంతకన్న నీటుగా సర్దుకున్నాడు మాకరాజు. ఒక గ్లాసులోకి విస్కీ వంపాడు వీరాస్వామి. రెండోది దగ్గరికి జరిపాడు మాకరాజు. చెరొక సోడా సీసా ఓపెనర్‌తో తీసి గ్లాసుల్లో నింపుకున్నారు. రెండు గ్లాసులూ ముద్దు పెట్టుకున్నాయి ఆప్యాయంగా. ఒక గుక్క నోట్లోకి పీల్చుకుని, మెల్లగా గొంతులోకి జార్చుకున్నారు ఇద్దరూ సీరియస్‌గా. ముఖాలు గంభీరమయ్యాయి.


'నువ్వు ప్రజా నాయకుడివి, నేనూ ప్రజా నాయకుణ్ణే! కాదంటావా?' గ్లాసువంక నిషాగా చూస్తూ అన్నాడు వీరాస్వామి.

'కాదని ఏ ఎదవంటాడు?' అదే పోజులో జవాబిచ్చాడు మాకరాజు.

'మొన్నటిదాక నువు ప్రెసిడెంటువి! ఇప్పుడు నేను! వచ్చే దఫా నువ్వు కావచ్చు! మరోడు కావచ్చు! ఎందుకంటే, మనది డెమొక్రసీ! మెజారిటీ ఎవ్వంటే కుక్కయినా సింహాసన మెక్కాల్సిందే! ఏమంటావ్?' మరో గుక్క పీలుస్తూ అన్నాడు వీరాస్వామి.

'నువు చెప్పింది కరెక్టే' అని తనూ గ్లాసు నోట కంటించుకున్నాడు మాకరాజు.

తరవాత పది నిమిషాల దాకా ఇద్దరూ మాటలు చాలించారు. టైమ్ గడుస్తున్న కొద్దీ ఫాన్ వేగం హెచ్చుతూంది. పగటితో పోటీ చేస్తున్నట్లుగా ఉంది ట్యూబులైట్ విరజిమ్ముతున్న ధవళకాంతి.



జాతి నిర్మాత

చిత్రం—గోలి శంకరరావు (శివాని)

'మనిద్దరం ప్రజానాయకులం! లేవా? కావల్సిన డబ్బు సంపాదించినం! పలుకుబడి పెంచుకున్నం! ఇంకెంతో పైకి పోవల్సినోళ్లం! దేశాన్ని ఏలాల్సినోళ్లం! ఈ జనాన్ని బాగు చేయాల్సింది మనం! ఏం? మనిద్దరిదీ ఒకటే కులం, ఒకటే జాతి! మనకి మనకి ఇరోదం తగదంటా! కలిసుంటేనే ఇద్దరికీ మంచిదని నా అభిప్రాయం! ఏమంటవ్?'

వీరాస్వామి కళ్లలో కుదురుగా ఉన్న నిషా మాటలలోకి దిగింది. మాకరాజుకూ అదే మోతాదులో ఎక్కింది నిషా. నన బడుతున్న ప్రతి మాట చెవులకు ఇంపుగా తోస్తున్నది. అంత మజాగానూ సమాధానం చెప్పాలనుకున్నాడు.

'కలిసుంటే కలదు సుఖమని ఎన్నడో చెప్పిండు త్రిమ్మంగారు. సోతులూరి తత్వ త్రిమ్మం అనుకునేవ్! కాదు, మన గురువుగారు. మనల్ని ఈ దారిలో నడిపిస్తున్న మన నాయకోత్తముడు. కాని, తంరసామీ, నువ్వే నాతో కయ్యానికి కాలు దువ్వుతుండవ్!'

కళ్ళు జేవురించినాయి వీరాస్వామికి. మాకరాజు ధోరణి తగువుకు పెంచేదిగానే తోచింది. నిగ్రహం చూపాలనుకున్నాడు.

'నీతో కయ్యానికి దిగటం నాకేం సరదా అనుకుండవా, మాకరాజా? ఆ యోచనే పొరపాటు!' అన్నాడు నమ్రతగా.

'ఎట్టా పొరపాటో నువ్వే చెప్పు? పదేళ్ల నుంచి రత్నం నా మనిషి! దాని ఉబలాటం తీర్చటానికి ఎంత సొమ్ము వెచ్చించానో నాకు తెల్సు! ఎంకటేశంగాడు ఎంత కంగాళం మాట్లాడినా, సంపుతానని బెదిరించినా, దీరత్వంతో ఇన్నేళ్ళు దాన్ని నెత్తి నెట్టుకున్నా! అట్టాంటి రత్నాన్ని నటుక్కున నీ వల్లో పడినట్టు వినుకున్నవంటే నా కడుపు మండి పోదూ? నేనే అట్టాంటి పని జేస్తే నువ్వూరుకుంటవా?' నిలదీసి అడిగాడు మాకరాజు, వీరాస్వామి ముఖంలోకి నిశితంగా చూస్తూ. నిషా దిగిపోతున్నట్లయింది వీరాస్వామికి. తన ఊహ నిజమవుతున్న భావం మనసులో నాటుకుని గుండెల్లో కలుక్కుమంది. వెంకటేశం చెప్పినట్లు తయారుగా రాలేదుగదా!

'మాకరాజా! నువు చెప్పిందీ యథార్థమే! కానీ, ఒక తిరకాసుంది. రత్నం మా ఊరి మనిషి. సమితి ప్రెసిడెంటయ్యాక పరిస్థితి పెరిగిందంటావా లేదా నాకు? నా అంటోడు ఊళ్లో ఉండి, సొంతూరి అందాల బరిణను ఒక పొరుగూరి మగాడు ఏలుతున్నడన్నా, అనుభవిస్తున్నడన్నా, సమితి

మొత్తంలో నా కెంత తలొంపులో నువ్వే చెప్పు? నువ్వే పెశిడెంటు వయ్యున్నట్టయితే నా కసలా తలంపే వచ్చేది కాదు. పదేళ్ళ ఏలుకున్నవుగా, ఇంకమానుకుంటే ఏం పోయిందీ?' అన్నాడు వీరాస్వామి తార్కికంగా, నూకరాజు నెలాగైనా సౌమ్యంగానే దెబ్బ కొట్టాలని.

'ఈరసామీ! నీ అవుడియా శానా నాన్సెన్సుగా ఉందది. మన పిరిస్టేజంతా ముండలతో ముడేసుకు మందంటవ్? నీ మాటలు మన పెద్దోళ్ళింటే ఉరేసుకు చస్తరు! నా మాటిని, రత్తాన్ని నాకే వదిలేసెయ్. . . నలుగురూ నన్ను చాతగానోడంటే, నా పిరిస్టేజీ మాత్రం కాట్లో కలవదూ?' నూకరాజు దృఢంగా అన్నాడు, వైఖరిలో సడలింపు రాకుండా జాగ్రత్త పడుతూ. వీరాస్వామికి నిగ్రహం కరిగిపోతూంది! ఏ తర్కమూ నూకరాజును మెప్పించేట్టూ, ఒప్పించేట్టూ కనపడలేదు. తీవ్రంగా పోవటమే తప్పని పరవిపించింది.

'నూకరాజా! నాన్సెన్సూ గీన్సెన్సూ అని ఇంగ్లీషులో తిడితే యవారం బాగుండదు. నీ కన్న పెద్ద పొజిషన్‌లో ఉండా! నాతో మంచిగుంటే నీకు నయం. లేకుంటే ఇద్దరికీ చెరుపు. ఇక రత్తం ఇషయం మర్చిపో' అన్నాడు విసురుగా, విస్కీ బాటిల్ చేతిలోకి తీసుకుని.

'రత్తాన్ని ఇడిసి పెట్టడం కల్లో మాట, ఈరసామీ! నీ పొజిషన్‌తో నాకు పన్లేదు. నువు బెదిరిస్తే, ఊరుకునే రకం కాదు నేను. పోటీ పడితే ఎనకాడేది లేదు. మరి నీ ఇట్టం!' అన్నాడు నూకరాజు గుడ్లు మిటకరించి, సోడాసీసా చేతిలోకి తీసుకుంటూ.

'ఎంగిలి కూటి కాశపట్టం ఏం మగతనం?' వీరాస్వామి.

'ఆశ పడ్డది నువ్వు, నువ్వు, ఈరసామీ!' నూకరాజు.

'రత్తం ఇప్పుడు నా మనిషి.'

'మొదట నా మనిషి!'

'అసల్దాని మొగుడు ఎంకటేశం!'

'ఆ సంగతి నాకూ తెల్సు!'

'నే మంచుకోటమే ఆడి కిష్టం.'

'నే మంచుకున్నా ఊరుకున్నడు.'

'ఇక నువురత్తాన్ని తాకటానికిల్లేదు.'

'నువు తాకినాకకూడ తాకిన్నేయ్.'

'ఒయ్ గియ్ అంటే పళ్ళు రాల్తయ్.'

'తల ఎగిరిపొద్ది.'

'ఏయ్!'

'ఊఁ!'

చివ్వున లేచారిద్దరూ. చెయ్యెత్తున పైకి లేచిన రెండు సీసాలు పోటీపడి ప్రకంపిస్తున్నాయి. అవధుల్లేని ఆవేశం ఆయుధాల్ని సంపర్కం చేయాలని పురికొల్పినా, నిరోధించలేని నిషావల్ల కలిగిన నీరసం, సడలిపోతున్న నరాల బిగువు సీసాల్ని బల్లల్లా సోఫాల్లోకి పడతోసినాయి! రెండు సీసాలు సోఫాల్లోకి జారిపడ్డాయి. అయిదు నిమిషాల వరకు ఇద్దరూ కళ్ళు మూసుకున్నారు. సానుగారి వాళ్ళను ఏ వింత లోకానికో తీసుకెళ్ళాలని ప్రయత్నిస్తూంది. మొదట వీరాస్వామి తేరుకున్నాడు. కలవరపడుతున్నట్టుగా తెరుచుకున్నాయి కళ్ళు. జేబులోనుంచి సిగరెట్ తీసుకుని ముట్టించాడు. సిగరెట్ పొగం పెగల్చింది నిషాగా, మరింత విషంగా చూశాడు నూకరాజు వైపు.

'అయితే, రత్తాన్ని వదలనంటవ్?' అన్నాడు బొంగురు గొంతుతో.

'ముమ్మాటికీ వదిలేది లేదు.' కళ్ళు తెరవకుండానే జవాబు చెప్పాడు నూకరాజు మంద్రస్థాయిలో.

'ఎంకటేశం చెప్పిందివిజవన్నమాట.'

'ఎంకటేశమా?' ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు నూకరాజు.

'నా సంగతి తెల్సుకోంది నిద్ర పోనన్నావంటగా?'

'అయితే ఏమంటవ్?'

'మనం మనం తేల్చుకోవల్సింది మన సంగతి కాదు, నూకరాజా!'

'ఏంటో మరి?'

'మనిద్దరి పిరిస్టేజీ నిలబట్టానికి ఉపాయమాలోసించాలె! ఎట్టయిన నువు నా కంటె ఆరితేరిన గటానివి. ఏదన్న ప్లాను చెప్పు' అన్నాడు వీరాస్వామి, ఖాళీగా పడి ఉన్న విస్కీ బాటిల్‌ను టీపాయ్ మీద పెడుతూ, అదోలా చూస్తూ. అది గమనించిన నూకరాజు సోడాసీసాను టీపాయ్‌మీద ఉంచాడు, మనసు సమాధానం కోసం మథనపడుతున్నా.

'తీవ్రంగా ఆలోచించి చెప్పు?' తిరిగి వీరాస్వామే అన్నాడు.

'రత్తం ఇషయంలోనేనా?' సందేహం వెలిబుచ్చాడు నూకరాజు.

'మనకున్న ఒక్క సమస్య అదేగా! ఏదో తేల్చుకోందే ఈడనుంచి కదలొద్దు.' సమస్య పట్ల ఆసక్తి వ్యక్తపరిచాడు వీరాస్వామి.

'మనిద్దరం మానేసి, ఇంకనన్న సొంతం దాని మొగుడికే శాన్సు ఇస్తే సరిపోలా! ఆడూ సంతోషిస్తడు! మన తగువూ తీర్తది?'

'అంటే, నేనూ నీతో సమంగ చాతకానోణ్ణని అనిపించుకోవాలని నీ ఇచ్చన్నమాట! నూకరాజా! ప్లానంటే ఇంత సచ్చుదా?' నాలుక చప్పరించాడు వీరాస్వామి. నూకరాజుకు రోషం పొడుచుకొచ్చింది. గుండెలదిరే ప్లానుంది బుర్రలో. చెబితే వీరాస్వామి తాగిందంతా వాంతి జేసుకోవాలి! సూక్ష్మంలో తేల్చాలని సరసమైన ప్లాను చెప్పాడు. తనయితే దేనికయినా రెడీ!

'ఇంకో ప్లానుందది! కాని, ఈరసామీ, ఈడ సెప్పేది కాదు. గోడలకి సెవులుంటయ్! ఎల్దాం పద, ఊరికి, దార్లో మాట్లాడుకుందాం' అన్నాడు లేవటాని కుపక్రమిస్తూ.

'ఇంత అరదర్రేత్రి, సీకట్లోనా?' శంకించాడు వీరాస్వామి.

'మనకు రేత్రేంటి, సీకటేంటి, లెగు, తెల్లారగట్టకల్ల మీ ఊరు చేరతం. అవతల నాకు మూడు మైళ్ళేగా?' ధోవతీ చొక్కా సర్దుకుని వాకిలి దగ్గరికి వెళ్ళాడు నూకరాజు. తనూ ఆ రెండూ సరిచేసుకుని, లైటూ, ఫానూ ఆఫ్ చేశాడు వీరాస్వామి. అంత చీకటిని నెత్తి నేసుకుని నడిచిపోవటం చికాకనిపించినా, నూకరాజు అప్పటికే రోడ్డు మీది కెళ్ళి నిలబడటంతో, గోరంత ఉత్సాహాన్ని కాళ్ళలోకి తెచ్చుకున్నాడు— ప్రిస్టేజి సమస్య కాబట్టి.

• • •

'దండాలు, ఈరసామిగోరూ!'

పంచముందు ఖాళీ ప్రదేశంలో, వాలు కుర్చీలో పడుకుని చుట్ట కాలుస్తూ, ఆకాశంలోని తారల తళతళల్ని పరికిస్తున్న వీరాస్వామి నింపాదిగా లేచి కూర్చున్నాడు.

'ఏంటో దీరగంగ ఆలోసిత్తుండరు?' అంటూ వీరాస్వామి ఎదురుగా కిందనే కూలబడ్డాడు వెంకటేశం.

'ఏంటి ఇసేషాలు, ఎంకటేశం?' అడిగాడు వీరాస్వామి, చుట్ట నలిపేస్తూ.

'తమరే సెప్పాల! నా కేం తెలిసేదుస్తయి!' అన్నాడు నవ్వుతూ వెంకటేశం. ఆ నవ్వుకు అర్థం వీరాస్వామికి తెలుసు.

'రత్తంతో యవారం ఇక మానేసినట్టే, ఎంకటేశం!' అన్నాడు దైన్యం ఉట్టిపడేట్టు. వెంకటేశం ముఖంమీద కొత్త వెలుగు ప్రసరించలేదు. మనసులో తర్జన భర్జన బయలుదేరింది. తనేమీ మాట్లాడదలుచుకో లేదు.

'పెద్ద పొజిషన్‌లో కొచ్చినానా? మొన్నీమధ్దెన హయిద్రబాదు ఎళ్ళినప్పుడు ప్రపంచం మొత్తంమీద పేరుమోసిన సాముద్రికేత్తనుక లిసినా. ఎప్పటికయిన నాకు ఢిల్లీ సిమ్మాసన మెక్కే యోగముందని చెప్పిండు. ఆ ఒక్క మాటకి అయిదొందలు ఇసిరేసినానంటే నమ్ము. అందుకని, యిట్టాంటి చిన్న చిన్న ఇకారపు చేష్టలు చేయ



భారత కోకిల చిత్రం—గోలి శంకరరావు (తెనాలి)

దల్చుకోలేదు' అన్నాడు వీరాస్వామి, దైన్యాన్ని దర్పంతో విరిచేస్తూ.

చిక్కుపడిన దారపు ఉండయింది వెంకటేశం మనసు. ఉన్నట్టుండి వీరాస్వామి బుద్ధి అంతలా వికసించిందంటే, ఊహించలేని ప్రళయానికి గుర్తుగా తలపోశాడు. ఘోరమైన కుట్ర ఏదో జరుగుతున్నదని ప్రతి అణువూ చలించింది. తను పెట్టిన చిచ్చు రగిలి రక్తపు ఏరుగా పారి, వెల్లువలా పొంగుతుందని కలగన్నాడు. వీరాస్వామి వైఖరి అందుకు భిన్నంగా ఉంది. అక్కడ ఇంకొక్క క్షణం కూర్చోబుద్ధి కాలేదు వెంకటేశానికి.

'ఎల్లొస్త, ఈరసామిగోరూ!' అంటూ లేచి నించున్నాడు నిమరుగా.

'యాడకి ప్రయాణం?' అన్నాడు వీరాస్వామి ముసి ముసి నవ్వుల్ని మూటగ చేసి. ఆ నవ్వులే విస్ఫురవ్వలై వెంకటేశం గుండె గోడల అంచుల్ని కరిచివాయి స్తబ్ధుగా ఉండిపోయాడు.

'మాకరాజా దగ్గరికేనా?' అన్నాడు వీరాస్వామి నవ్వుల్ని వడగండ్లుగ మారుస్తూ.

ఔనని, కాదని సమాధానం చెప్పటానికి మనస్కరించలేదు వెంకటేశానికి.

'ఎల్లొస్తా' అని విసవిస బయటికి వచ్చేశాడు. అడుగులు వేగంగాను, ఉద్వేగాను పడుతున్నాయి. రెక్కలు మొలిచినట్లుగా ఆలోచనలు స్వైరవిహారం చేస్తున్నాయి! చీకటిని లెక్క చేయటం లేదు కళ్ళూ, కాళ్ళూ. చేతిలో కర్ర గండుచేపలా ఎగిరెగిరి పడుతూంది. వీరాస్వామి విసరబోయే వలను మాకరాజా చేత విచ్ఛిన్నం చేయించాలని, వేయబోయే ఎత్తును చిత్తు చేయించాలని వెంకటేశం ఒంటిమీది రోమ రోమం తపిస్తూంది.

గంట గడిచింది.

పంచలోకి వెళ్ళి, 'మాకరాజాగోరూ!' అంటూ గట్టిగానే పిలిచాడు వెంకటేశం. లోపలినుంచి సమాధానం లేదు; ఎలాంటి చప్పుడూ రాలేదు.

'మాకరాజాగోరూ!' అంటూ ఈసారి తలుపుమీద బాదాడు నిర్భయంగానే. ఆ దెబ్బ పనిజేసింది.

'ఎవురు, ఎవురు?' అంటూ బయటికొచ్చాడు మాకరాజా, నిద్ర చెదిరిపోయిన విసుగు ప్రదర్శిస్తూ.

'నేనే, ఎంకటేశంని.'

'నువ్వా! ఏంటి ఇట్టా వచ్చినవు?'

'విషయం శాన అరజంటు, లగెత్తుకొచ్చినా.'

'అంత అరజంటు విషయమేముందని?'

'చెబుతా కూసోండి.'

ఇద్దరూ కిందనే చతికిలబడ్డారు.


'ఈరసామిగోరు రత్తంతో యవారం మానుకున్నడంట.' ఆరాటంగా చెప్పాడు వెంకటేశం.

'ఏంటికనో?' అనాసక్తిగా ప్రశ్నించాడు మాకరాజా.

'ఇంక అట్టాంటి ఎదవ పన్లు సెయ్యడంట! ఢిల్లీ కెళ్లె రాతుందంట తనకి! తెగ మిడిసిపడి చస్తున్నడనుకోండి.'

తుళ్ళిపడి వస్తాడు మాకరాజా. 'రత్తం ఇక నా దేలే' అన్న గర్వంతోటి మాకరాజా తుళ్ళిపడి ఉంటాడు అనుకున్నాడు వెంకటేశం.

'కాని, నా కేంటో అనుమానంగుందది, మాకరాజాగోరూ!' అన్నాడు సాలోచనగా, కర్రను నిలువుగా పట్టుకుని.



'ఎంకటేశం! నువ్వొట్టి పిరికివాయివనా! లేకపోతే నా అంత టోడితో ఈరసామి పోటీకి దిగుతడని ఎట్టా అనుకుండవ్? అదీగాక, ఇద్దరం సమ ఉజ్జీలం! నేనుకూడ రత్తంతో యవారం కూడదనుకున్న! ఇక దాన్తో సుకమంత నీదే! ఏ మొగోడు నీ కడ్డం రాడు. నిచ్చింతగ కాపరం చేసుకో!' అని లేచి నిలుచున్నాడు మాకరాజా పనైపోయినట్టు. లిప్తపాటు రక్తచలనం ఆగిపోయినట్లయింది వెంకటేశానికి. వెన్నెముక రెండుగా ఖండించ బడుతున్నట్లుగా ఉంది.

'నిద్దరొస్తుందది, ఇక ఎల్లిపో' అని లోపలికి వెళ్ళి తలుపేసుకున్నాడు మాకరాజా. పక్షవాతపు రోగిలా మెల్లిగా పైకి లేచి దారి పట్టాడు వెంకటేశం. ఒంటరిగా దొరికిన మేకపిల్లను రెండు తోడేళ్ళు కలిసి కసిగా చీరేస్తూ, రక్తంతో మూతులు తడుపుకుంటున్న దృశ్యం కళ్లకు కట్టింది. మేకపిల్ల ప్లాను తోడేళ్ళకు తెలిసిపోయింది. కలుసుకున్నాయి, మాట్లాడుకున్నాయి. కుట్ర పన్నుతున్నాయి. తోడేళ్ల కుట్రకు మేకపిల్ల బలి! ఆ వెధవల చేతుల్లో తను బలై పోవటమా? లాభం లేదు! ఇక తను తెగించకుంటే, ఊళ్లో పేదవాళ్ళందర్నీ వరసపెట్టి తగలేస్తారు. జనాన్ని కూడగట్టాలి. వాళ్ల కిరాతకాల్ని సాగకుండా చెయ్యాలి. రెండు తెగల నడుమ పోరాటం జరగవలసిందే. అంతు చూడవలసిందే. ఇక వాళ్ల కంటబడకూడదు తను. రేపటిమంచి జనాన్ని పోగుచేసి, విషయం విడమరిచి చెప్పి, ఒక గాటికి కట్టేయాలి! ఒక మాట మీద నిలిచేట్టు, ఒక తాటిమీద నడిచేట్టు మంత్రం జల్లాలి! అంతే. . . అంతే. . . నరాల్లో కొత్త నెత్తురు పారుతున్నట్టు, జీవితం కొత్త దారి తొక్కుతున్నట్టు వెంకటేశం అడుగులు వడివడిగా పడుతున్నాయి.

• • •

ఊరివక్కనుంచి టౌనుకు వెళ్లే కంకరరోడ్డు చిరుదీపాల్లా ఉన్న చుక్కల వెలుగులో వికృతంగా ఉంది. రోడ్డుకొకవైపున అరమైలు పొడవున విస్తరించి ఉన్న ఊరు మాటు మడిగినా, మరొక పక్కన మైలు దూరంలో నిలిచి ఉన్న కొండవరస వరకూ పరుచుకున్న పొలాల్లో నక్కలు ఊళ పెడుతూనే ఉన్నాయి. కొండపైన ఏదో కట్టె కాలుతున్న మంట, అస్తమిస్తున్న ఇనబింబానికి ప్రతిబింబంలా ఉంది.


టౌను వెళ్లే వైపు, ఊరి చివరి మంచి రోడ్డుమీద నడుస్తున్న వెంకటేశం కాళ్ళు సడన్‌గా ఆగినాయి, ఎవరో కట్టి పడేసినట్టు. కళ్ళు నలుపుకుని గుచ్చి గుచ్చి చూశాడు. నిలుచున్న ఫారం దున్నపోతులా ఉంది జీప్. టౌను వైపు ముఖం జేసి రెడీగా పెట్టారు దానివాళ్ళు. జీపును గుర్తుపట్టాడు వెంకటేశం. దానితో ఊరేగుతుండే వ్యక్తిని ఊహించాడు. వెంకటేశం దిగ్భ్రమ చెందాడు, వీరాస్వామి జీపు దొంగలు దూరేవేళ అక్కడున్నందుకు. ఏదన్నా పనిమీద ఊళ్లోకి వెళ్లి తిరిగొచ్చి టౌనుకు పోతాడేమో నన్న సాధారణమైన భావన మనసులో మెదిలినా, విశాచర సమయం కావటాన తన భావానికి బలాన్ని చేకూర్చుకోలేకపోయాడు వెంకటేశం. పోనీ, చాటుగా మాటేసి బొబ్బెడితే వాడి బతుకు బయటపడిపోతుందిగా అన్న కుతూహలమూ తొంగింది. మళ్లీ వడ్డెరపాలెం వెళ్లదామా అనుకున్నాడు వెంకటేశం. 'అప్పటిదాకా వాళ్లందరిని కూర్చోబెట్టి కాపాడగొచ్చిండు. నిద్దరలోకి జారిపోయుండచ్చు వాళ్ళు. ఎళ్ళి లేపితే ఇసుక్కుని కసురుకుంటారో ఏమో? అయినా, ఇప్పుడు సెయ్యాల్సిన నిర్వాకం ఏముందని? తనొక్కడు వక్క. నాటకం చూస్తే సరిపోదూ? ఎంతసేపటికి వస్తాడో, ఈరసామి! పాపం, రత్తం ఒంటిగా ఉండది. వెళ్లాల్సి నుంచి ఆ దొంగ నాయాళ్ల బాధ తప్పింది దానికి. అయినా ఇదివరకటి కంటే కాస్త నయమే! సేమపడతానే ఉండది! కూడు కమ్మగనే చేసిపెడతా ఉండది! తొందరగ ఎల్లాలి!'

జీపు చుట్టూ రెండు సార్లు తిరిగి, ఇరవై గజాల దూరంలో ఉన్న తుమ్మ చెట్టు నీడలో కూర్చున్నాడు వెంకటేశం— జీపు కదిలిందాకా తనక్కడే ఖైదీ అనుకుంటూ!

నిరీక్షించేవాడికి క్షణమొక యుగంలా, భారంగా గడుస్తూంది. సావుగంటలోనే వెంకటేశానికి ప్రాణం కుదుటపడింది. మున్నవుగోడల్లా చిక్కని తెల్లదనంతో మెరుస్తున్న రెండు ఆకారాలు రోడ్డు దాటి జీపు దగ్గరికి వెళ్లటం, ఆ ఆకారాల తాలుకు అవయవాలనుకూడా పసికట్టాడు వెంకటేశం. వీరాస్వామి, నూకరాజు రెండు తోడేళ్లా కలిసి ఏ దారుణమో చేసి ఉంటాయని మనసు శంకించింది. కాని, వాళ్ళ వాలకం శంకను సమర్థించేదిగా లేకపోవటంతో, వెంకటేశం ఆత్రం తగ్గిపోయింది. నెమ్మదిగా లేచి ఊళ్లోకి బయలుదేరాడు జీపు అటు కదిలిపోగానే. గత నెలరోజుల నుంచి తను చేస్తున్న కార్యక్రమాన్ని మననం చేసుకుంటూ ఉంటే, గుండెల్లో గూడు కట్టుకున్న దిగులంతా మాసి పోతున్నట్టూ, ప్రజల సౌభాగ్యాన్ని హరిస్తున్న క్రూరమృగాలు నమసిపోయే తరుణం ఆసన్నమవుతున్నట్టూ ఆనందం తరంగాలుగా లేచి పడుతూంది, వెంకటేశం హృదయంలో.

'తను ఇన్నాళ్లూ పొరపడ్డాడు. మృగాలు వాటి కవే కొట్టుకు చస్తాయని భ్రమించాడు. లోకులు తన్ను పిరికోడిగా, తార్పేకోడుగా ఎంచినారు. పేదోళ్ళ అవలోకటే కారని, అళ్లకు పెప్పేవోళ్ల లేరనీ, కలిగోళ్ల రాచ్చస కృత్యాలకు అంత్యం ఉండదని నిరాశపడిండు తను. కాని, ఏం జరిగింది? చీకట్లోనే ఎలు గవసరం. మూకరాజు, ఈరసామి ఈ ఊళ్ల నిండా చీకటి కప్పేసినరు. చెలమయ్య మ్యాష్టరు సత్తెం చెప్పిండు. ఆయన భోదలు తన కెంతో ఉపకారం చేసినయి. ఆటి ఆసరాతోటే పేదోళ్లను ఏకం చేయగలిగిండు. తన కిప్పుడు ఎంత బలం! ఎంత దయిర్యం!! కావాలని తమ జనం ఎవురి పానం తీయరు! నెత్తురు తాగి బతకాలని ఏ కోశాన లేదు. తమని ఎంటాడి ఏటంమకు తింటే మ్యాత్రం, బొట్టుకు బొట్టు చిందించ టానికి ఎనకాడరు.

అవురావురుమని తాగుతున్న గంజిలో అముదంగింజ అడ్డు పడినట్టు, ఊరు రెండో చివరినుంచి వినవచ్చిన కలకలం వెంకటేశాన్ని కలవరపరిచింది! సముద్రంలో కల్లోలం రేగినట్టు, ఆ కలకలం మరింత చెలరేగి ఆకాశాన్ని చుట్టుముట్టు



పద్మశాల (హంపి)

ఫొటో—ఎమ్. ఎస్. రాజు (బెంగుళూరు-16)

తున్నది. పందులు గొందుల్ని చీల్చుకుని పరుగెత్తసాగాడు వెంకటేశం. మనసులో ఒకటే కించగా ఉంది. తన ఇల్లూ ఆటే. రత్తం ఎట్టా ఉందో? అస లేమైందో?'

వెంకటేశం మనసూ, శరీరం పోటీ పడి కల్లోలస్థలాన్ని చేరుకున్నాయి. చేరుకుంటూనే నేలకొరిగిపాయి కాళ్ళు. కళ్లలో పూలు పూచినట్టుంది. తన ఇంట్లోనుంచి రత్తం చావుకేకలు పెడుతూంది. ఇంటిచుట్టూ తమ జనం. లోప లేం జరుగుతూందో ఎవరికీ అంతు పట్టడం లేదు. బయట తాళం వేసి ఉంది. దాన్ని పగల గొట్టాలని మగాళ్ళ యత్నం చేస్తున్నారు. ఆడవాళ్ళ చూస్తూ ఊరుకున్నారు, ఏం చెయ్య టానికి తోచక. సరిగా ఆ సమయానికి చూరులోనుంచి పొగ పైకి లేచింది. అంతవరకూ ఇంట్లో ఉన్న వస్తువుల్ని దగ్ధం చేసిన మంటలు, దావానలంలా నలువైపులా వ్యాపించాయి. అతి కష్టం మీద తాళాన్ని బద్దలు చేశారు. తలుపుల్ని పడతోశారు జనం. లెక్క పెట్టినా వందకు మించని నీళ్లకడవలు, పండిన పాపం లాంటి దావాగ్ని ముందు నిష్ప్రయోజనంగా కుళ్లి కుళ్లి ఏడ్చినాయి. ఎండి పోతున్న బావులు, బీటలువారిపోయిన చెరువు వాటి దుఃఖానికి సాక్ష్యం పలుకు తున్నాయి.

ఇల్లూ, అందులోని వస్తువులూ, వస్తువుల్లో ఒక వస్తువుగా దహనమైన రత్నం—రాక్షసకృత్యానికి సమగ్రరూపం కలిగిస్తున్నాయి! మిగిలింది, బయటికి వేరవేయవలసింది శూన్యం కాబట్టి, అక్కడ చేరిన వందలాది జనం దుఃఖాతిశయంతో సూర్యోదయం కోసం ఎదురు చూస్తున్నారు. రత్నం మీద పడి తనివితీర, సంతృప్తిగా ఏడవాలన్నా వీల్లేకుండా ఉంది వెంకటేశానికి. వాడిపోయిన మొక్కలా నేలవాలి పడుకున్నాడు. కళ్లలో నీటిచుక్క ఊరటం లేదు. శరీరంలోని రక్తమంతా కనుకుదుళ్లలోనే గడ్డ కట్టినట్టు మండుతున్నాయి. తోడేళ్లను వెండాడాలనే కసి, ఆ కసిని ప్రోత్సాహం చేసిన వీరాస్వామి—నూకరాజుల అమానుష చర్య వెంకటేశంలో నిద్రాణమై ఉన్న మానవత్వాన్ని మేలుకొల్పింది. కర్తవ్యాన్ని ప్రేరేపించింది. తను ఈ వేళ ఒకడు కాదు, వందలు, వేలాది మంది! కెరటాల మాదిరి, తుఫాను మాదిరి ఉద్ధృతంగా విజృంభించే జనం! మంటల్లాగ మండే జనం! రత్తం బతుకు బూడిదైపోయింది! ఆ రెండు మృగాలే కారణం! ఆ దొంగల, ఆ మృగాల కోరలు పీకే రోజులు దగ్గర పడుతున్నాయి. మేష్టరుగారు తమ్ము నడిపిస్తారు! తమ గెలుపు తథ్యం!

తూర్పు తెల్లవారింది!

• • •

పగలు పన్నెండు గంటలు! వెండి కరిగించి ఆకాశం నిండా వెదజల్లినట్టుగా ఉంది ఎండ!



హోటల్ గదిలో పండగ జేసుకుంటు న్నారు వీరాస్వామి, నూకరాజు. ఫానుగాలి కొంచెం వేడిగా వీస్తున్నా, పానీయాలు శరీరాల్ని జోకొడుతూ, హృదయాల్ని గిలిగింతలు పెడుతున్నాయి.

'ఎట్టా ఉండది మన ప్లాను?' అన్నాడు నూకరాజు విజయ గర్వాన్ని కళ్లలో తొణికిస్తూ.

'అమోఘం, అద్భుతం! అసంభవం అపురూపం!' నోటి కొచ్చిన విశేషణాల తో తలను నాట్యం చేయించాడు వీరాస్వామి.

'దాని పీడ వదిలిపోయినా, మన పిరిస్టేజీ కూడ నిలిసింది. ఏమంటవ్?'

'అంతనేనా, ఎంకటేశంగాణ్ణి బలేగ బురిడీ కొట్టించినం!'

'ఎదవకొడుకు! మనకే సిగపట్టు పట్టించాలని నిత్తేసిండు!'

'పాపం! ఆణ్ణే సంపుతామనుకుని రేయి బగళ్ళు గూడేలన్నీ సెడ తిరిగిం డనుకో! ముండనాయాలు! మటాకూడ తయారు జేసిండు.'

'అడి బొంద! అడి మా టినేదెవరు? చెప్పినప్పుడు తలాడిస్తరు; సమయానికి తోక ముడుస్తరు. ఈరసామీ, నే నో సత్తెం చెబుతా, ఇను. మనం ఏలికలం! ఎప్పుడైనా అలగాజనానికి మన మాటే ఏదవాక్కు. మల్ల ఎలక్స న్లొచ్చినప్పుడు చూస్తంగా, నకనకలాడతా మనకే ఓట్లిస్తరు. బళ్లలో ఆళ్ల సదవరు! సదువుకుంటేగా మన సంగతి తెలిసేది?' పంచకళ్యాణి మీద స్వారీ చేస్తూ అన్నాడు నూకరాజు, ఒక చేత్తో మందు తాగుతూనే.

'నూకరాజూ! ఇంకో పరమ సత్తెం నేను చెబుతా, ఇను. గవిర్నమెంటు మనదే! పోలీసులు మనోళ్ళు. కోర్టులు మన రచ్చబండలు. మనం ఏం జేసినా చెల్తది! కాబట్టి మనకీ, మనలెమొకరసీకి ఎన్నటికీ సావు రాదు.' తెప్ప మీద తేలిపోతున్నాడు వీరాస్వామి.

తరవాత చాలా సేపటివరకు వాళ్ళ నోళ్లనుంచి వేలాది జీవిత సత్యాలు నగ్నంగా బయటి కొచ్చాయి. వేడి ఆరిపోతూంది. పొద్దు వాలిపోతూంది. సీసాలు ఖాళీ అవుతున్నాయి! గదిలో అమానుషం మైకంగా రూపు దిద్దుకుం టూంది! పడమటి గాలి విలవిల్లాడు తూంది! పిచ్చిగా, రాక్షసంగా తూగు తున్నారు. బూతులు, నీతులు దొర్లి పోతున్నాయి!

అస్తమయం ఎంతో దూరంలో లేదు!